## కరీంనగర్ ప్రభుత్వాసుపత్రి వద్ద ఉద్రిక్తత

**ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న విషయంలో నెలకొన్న గొడవ లాఠీచార్జికి దారితీసిన వైనమిది**

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ సివిల్ ఆసుపత్రి వద్ద స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న విషయంలో నెలకొన్న గొడవ కాస్తా రాళ్లు రువ్వుకునే వరకు చేరడంతో పోలీసులు లాఠీలకు పనిచెప్పారు. సంఘటన వివరాల్లోకి వెళ్తే నగరంలోని చంద్రాపురి కాలనీకి చెందిన స్వామి అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బలవన్మరణానికి ముందు తన బంధువులకు వీడియో కాల్ చేసిన స్వామి తన గోడును వెల్లబోసుకున్నాడు. అయితే సోమవారం కరీంనగర్ సివిల్ ఆసుపత్రిలో స్వామి మృతదేహానికి పోస్టు మార్టం చేసిన తర్వాత అటు బార్య తరపున బంధువులు.. ఇటు తల్లిదండ్రుల బంధువుల మధ్య వాగ్వాదం జరిగింది. మృతదేహానికి అంత్యక్రియలు చేసే విషయంలో గొడవ కాస్తా తీవ్ర రూపం దాల్చడంతో దాడి చేసుకున్నారు. రాళ్లు రువ్వుకున్నారు. ఓ రాయి ఆస్పత్రి అంబులెన్స్‌కు తగిలి అద్దాలు ధ్వంసమయ్యాయి. ఇరు పక్షాలను నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ గొడవ అదుపులోకి రావకపోవడంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేయడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. శాంతియుతంగా ఉండాలని నచ్చజెప్పారు.

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం | 18 | జూన్ | 2024



# అందరికీ న్యాయం చేస్తా

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్నకు సన్మానం



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** నల్గొండ జిల్లా కేంద్రంలో పి.ఆర్.టి.యు తెలంగాణా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్థన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల ఎం.ఎల్.సి గా గెలిచినా సందర్భంగా రత్న గార్డెన్స్ నల్గొండ జిల్లా ఏర్పాటు చేసిన తీన్మార్ మల్లన్న అభినందన సభకు జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమానికి వెళ్లి అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన నిర్మల పెయింటంగ్స్, బొక్కే, శాలువాతో సన్మానించి, హర్షన్న చేతుల మీదుగా నిర్మల్ లో తయారు చేయించిన రాజముద్రను బహుకరించారు.ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక సమస్యలను,సాధించిన వాటిని కూడా ఒక సారి మననం చేసుకోవడం జరిగింది.2002 ప్రమోషన్లు విందును ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.సిపిఎస్ (కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానం) విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్(పాత పెన్సన్ విధానం) జరిగేలా ప్రయత్నిస్తామని చెప్పారు.పండితుల,పీడీల ప్రమొషన్ల విషయాలు,ఎస్జీటీల కొరకు 10వేల ఎల్.ఎఫ్.వెల్ హెచ్.ఎం పోస్టుల మంజురు గురించి ప్రస్తావవించడం జరిగింది.సన్మాన కార్యక్రమంలో పి.ఆర్.టి.యు తెలంగాణా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉమాకర్ రెడ్డి పర్వ సత్యనారాయణ,అనంతరెడ్డి,కార్యవర్గము,నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రాల హరిప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు బామాండ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికులకు అండ



**పలు కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ప్రజాపక్షం / కోనరావుపేట :** గల్ఫ్‌లో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. ఇటీవల కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన విక్కుర్తి ఎల్లయ్య గౌడ్, గల్ఫ్‌లో ఆత్మహత్య చేసుకుని చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని, ధైర్యం చెప్పి భరోసానిచ్చారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇటీవల మరణించిన కనగర్తి గ్రామానికి చెందిన సొలుపాటి శ్రీనివాస్ రెడ్డి, పురుసాని తిరుపతి, వట్టిమల్ల గ్రామానికి చెందిన దాదే ముత్తవ్వ, జెట్టి రాజయ్య, మామిడిపల్లి గ్రామానికి చెందిన బడుగు కిరణ్ కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులను తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఇక్కడ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, నాయకులు కచ్చకాయల ఎల్లయ్య, చేపూరి గంగాధర్, పెంతల శ్రీనివాస్, మానుక సత్యం, బందెల సదానందం, అజీం, మల్యాల మనోజ్, కర్ల రాజేశం, భూమేష్, లవన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తజన సంద్రం..బాసర క్షేత్రం



**ప్రజాపక్షం/బాసర:** నిర్మల్ జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర అమ్మవారి సన్నిధిలో సోమవారం ఉదయం నుండి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఏకాదశి పాఠశాలలకు వరుస సెలవులు కలసి రావడంతో అమ్మవారి దర్శనానికి భక్తులు క్యూకట్టారు..భక్తులతో అమ్మవారి సర్వదర్శన క్యూలైన్లు అక్షరాభ్యాస మండపం కిక్కిరిసిపోయాయి.. సోమవారం ఏకాదశి తో పాటు పాఠశాలలకు వరుస సెలవులు ఉండడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.అమ్మవారి దర్శనానికి సోమవారం సుమారు మూడు గంట సమయం పట్టింది.తల్లిదండ్రులు తమ చిన్నారులకు అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాస పూజలు నిర్వహించారు.అక్షర శ్రీకార పూజలకు రెండు గంటల సమయం పడుతుంది...భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.క్యూలైన్లో నిలబడిన చిన్నారులకు మజ్జిగ,నీటిని పంపిణీ చేశారు.ఉదయం నుండి సాయంత్రం వరకు సుమారు.20,000 మంది భక్తులు సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు.1620 మంది చిన్నారులకు బాసర ఆలయంలో అక్షర శ్రీకార పూజలు నిర్వహించినట్టు ఆయా అర్జితసేవల ద్వారా సుమారు పద్దెనిమిది లక్షల ఎనిమిది వందల యాబై రూపాయల ఆదాయం అమ్మవారి ఆలయానికి సమకూరినట్టు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,బిజెపి రాజ్యసభ సభ్యుడు అశోక్ రావ్ చహ్వాన్ సతి సమేతంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రికి స్థానిక బిజెపి నాయకులు శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు...స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో శ్రీ స్వామి సమర్థ మహారాజ్ గురు పీఠం ఆధ్వర్యంలో సరస్వతీ పూజ,విద్యారంభ పూజలను నిర్వహించారు.గత రెండు రోజుల నుండి నడుస్తున్న ఈ పూజలకు మహారాష్ట్ర నుండి భారీగా భక్తులు తరలివచ్చారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు స్థానిక పోలీస్ సిబ్బంది ఆలయం లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.పూజల అనంతరం స్వామి సమర్థ మహారాజు శిష్యుడు అన్నా బావు మోరే భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంర్ల ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పవార్,జెడ్పిటిసి వసంత రమేష్,మండల ఎంపీపీ సునీత విశ్వనాథ్ పటేల్,బాసర మాజీ సర్పంచి లక్ష్మణ రావు,స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదాయం ఘనం.. సౌకర్యాలు శూన్యం?

**రాజారాంపల్లి వార సంత ప్రజలకు తప్పని చింత?**
**లక్షల ఆదాయం ఉన్నా కనీస సౌకర్యాలు లేవు ?**



**ప్రజాపక్షం / ఎండపల్లి :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారంపల్లి వార సంతకు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. ఈ వార సంత లో లభించే పశువులు, కూరగాయలు సామాన్యులకు, అందరికీ అనుగుణంగా అందుబాటు ధరల్లో లభిస్తాయని చుట్టూ పక్కల ప్రాంతాల ప్రజలు ఎక్కడి నుండి ఇక్కడికి వచ్చి కొనుక్కొని వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో నిర్వహించే పశువుల, కూరగాయల సంతల్లో పలు సమస్యలతో ప్రజలు, వ్యాపారులు, ఇబ్బందులు పడుతున్నారు, వార సంత గత ఏడాది దాదాపుగా 38 లక్షల రూపాయలకు, ఈ ఏడాది 40 లక్షల 2 వేల రూపాయలకు టెండర్ దక్కించుకున్నారు. తద్వారా ఏటా పంచాయతీకి లక్షల ఆదాయం సమకూరుతున్న కనీస సౌకర్యాలు కల్పించడం లేదనీ స్థానికులు ప్రజలు వాపోతున్నారు,ఈ సంతకు ప్రతి మంగళ వారం ఎండపల్లి మండల పరిధిలోని వారే కాకుండా చుట్టుపక్కల పరిసర ప్రాంతాల నుండి వందలాదిమంది సంతకు వచ్చి పశువులు, మేకలు, గొర్రెల క్రయ విక్రయాలు చేస్తుంటారు. గ్రామ పంచాయతీలు టెండర్ ద్వారా లక్షల రూపాయలు వెచ్చించి టెండర్ ని దక్కించుకుంటారు. ఈ వార సంతకు జగిత్యాల, మంచిర్యాల పెద్దపల్లి ,కరీంనగర్ జిల్లాల పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు వివిధ వస్తువులు కూరగాయలు కొనేందుకు సంతకు వస్తుంటారు. కానీ ఈ సంతలో కనీస సౌకర్యాలు మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగు నీటి సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మహిళ ల పరిస్థితి దయనీయంగా ఉంటుంది. వ్యాపారులు ప్రధాన రహదారికి ఇరువైపులా కూర్చొని కూరగాయలు ఇతర వస్తువులను విక్రయిస్తుండడంతో, రోడ్డు పైనా జనం పెద్ద ఎత్తున గుంపులుగా ఉండడంతో భారీ వాహన రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుంది. వర్షం కురిస్తే ఇబ్బంది ఏర్పడుతుంది. అలాగే సంతకు ప్రత్యేకమైన స్థలం లేకపోవడంతో ప్రధాన రహదారికి ఇరువైపులా వారసంత కొనసాగుతోంది. వర్షం కురిసినప్పుడు కొనుగోలుదారులు అమ్మకందారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పరిసర గ్రామాల నుంచి సంతకు వచ్చే ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటుంది. స్థలం ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## గాయత్రీ జపం



**ప్రజాపక్షం/ చెన్నూర్ :** శ్రీ గాయత్రీ మాత జన్మదినం సందర్భంగా మంచిర్యాల జిల్లా చెన్నూ ర్ పట్టణంలోని బ్రాహ్మణ సంఘ భవనంలో సోమవారం సామూహిక గాయత్రీ జపం నిర్వహించారు. మొదట గాయత్రీ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 9 గంటల నుంచి సహస్ర గాయత్రీ జపం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు కివిఎం ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి సంవత్సరం గాయత్రి మాత జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కేయం శ్రీనివాస్, కొమ్మెర రాజేశ్వరరావు, దహగం శంకర్రావు, కొమ్మెర కృష్ణమూర్తి, పురాణం శంకర్, దుద్దుల శంకర్, కొమ్మెర రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రామారావుపటేల్ రాక

**ప్రజాపక్షం/లోకేశ్వరం:** మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామంలో 10 గంటల సమయంలో గ్రామంలోని నూతన నీటి శుద్ధీకరణ ప్లాంటు యొక్క ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ రానున్నారని మండల బిజెపి నాయకులు తెలియజేశారు.అలాగే లోకేశ్వరం మండల కేంద్రలోని కేంద్ర ప్రభుత్వ పథకం సిఎస్ఎస్,సిబిబిఓ,ఎఫ్.పి.ఓ /1000/ ఎస్.ఎఫ్.ఏ.సి,ఎం.ఏ.ఎఫ్ డబ్బులు జి.ఓ.ఎల్ లోకేశ్వరంలోని మహిళా రైతు ఉత్పత్తిదారుల సమస్త కార్యాలయం నందు సుగంధ ద్రవ్యాల బోర్డు కింద వచ్చిన సబ్సిడీ యొక్క 50 టార్పాలిస్ షీట్స్ లబ్ధిదారులకు వివరణ కార్యక్రమం ఉందని,క్యాజీబీజీ పథకం కింద పసుపు ఉడక బెట్టే యంత్రాల ప్రారంభోత్సవం ఉంటుందని కార్యకర్తలు ప్రజాప్రతినిధులు సకాలంలో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని తెలియజేశారు. అందరూ సహరించాలని అన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ కరాటే దినోత్సవం



**ప్రజాపక్షం / మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని సమావేశ మందిరం ఆవరణలో అవినాష్ స్పోర్ట్స్ కరాటే అకాడెమీ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులు సోమవారం అంతర్జాతీయ కరాటే దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ కరాటే దినోత్సవాన్ని పురస్కరించుకుని కరాటే విద్యార్థులు కేక్ కట్ చేశారు. కరాటేలో మాస్టర్ అవినాష్ విద్యార్థులకు పలు మెలకువలు అందించారు. అనంతరం కరాటేలో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని, విద్యార్థులకు బెల్ట్‌లు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సోమవారం సిఎస్ఐ చర్చి ఆవరణలో జెకెఐ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులు, ప్రపంచ కరాటే దినోత్సవాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, కేకులు పంపిణీ చేశారు. కరాటే దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న యుద్ధ కళలలో కరాటే చాలా ప్రఖ్యాతి గాంచిందని, ఇలాంటి ఉత్తమ కరాటేను విద్యార్థులు చాలా ఆసక్తితో నేర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు పవన్ కళ్యాణ్, విశ్వతేజ, హర్షవర్ధన్, శ్రీనివాస్, ప్రదీప్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని విధాలుగా ఆదుకుంటాం



**ప్రజాపక్షం / గొల్లపల్లి :** గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామానికి చెందిన మున్నూరు కాపు నిరుపేద కుటుంబం లక్కాకుల మల్లేష్ ఉపాధి నిమిత్తం ముంబైలో ఇటీవల గుండె పోటుతో మరణించాడు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో భార్య జమున, ఇద్దరు చిన్న పిల్లలు పాప, బాబు కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. వీరి కుటుంబ పరిస్థితి కుల సంఘం నాయకులు భీమా సంతోష్, అనంతుల మహేష్ ద్వారా మున్నూరు కాపు జిల్లా సంఘం తెలియజేయగా స్పందించిన కుల బాంధవులు పెద్ద మనసుతో కొంత డబ్బులు సమకూర్చగా సేకరించిన డబ్బులు జగిత్యాల మున్నూరు కాపు జిల్లా సంఘం ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి కొంత అండగా నిలిచే విధంగా రూ.లు 20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు రీత్యా వారి విద్యా అభ్యాసం, కుటుంబానికి అన్ని విధాలుగా మున్నూరు కాపు జిల్లా సంఘం తరుపున సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రాచకొండ శ్రీరాములు, బండారి విజయ్, లైశెట్టి వెంకన్న, చిట్ల అంజన్న, కొలగాని మధుసూధన్, జున్ను రాజేందర్, అయ్యోరి సుధాకర్, అత్తినేని శ్రీనివాస్, చీటి లక్ష్మి నారాయణ, మున్నూరు కాపు గ్రామ అధ్యక్షుడు అవారి లచ్చన్న, సిద్దెంకి మల్లా రెడ్డి, రమేష్, కల్లెం బాల్ రెడ్డి, అవారి శ్రీనివాస్, అనంతుల మహేష్, పడాల తిరుపతి, గంగారెడ్డి, మల్లారెడ్డి, భీమ రాము, శంకర్, ముత్యాల మోహన్ రెడ్డి, మల్లారెడ్డి, లక్కాకుల రాజమల్లు, రవి, మహేష్, మున్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం ఆర్పపల్లి గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం, కళ్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల ఇంచార్జీ డా. భోగ శ్రావణీ పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగారాజం, బిజెవైఎం మండల అధ్యక్షులు దీటి వెంకటేష్, మండల ఉపాధ్యాక్షులు గొల్లపల్లి తిరుపతి, దూలూరి వంశీ, కుడుకల గంగాధర్, గొల్లపల్లి రాము, విశ్వబ్రహ్మణ సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణస్వీకారం



**ప్రజా పక్షం/కాగజ్ నగర్ రూరల్ :** కాగజ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం సోమవారం కాగజ్ నగర్ ఎఎంసి కార్యాలయం లో నిర్వహించారు. చైర్మన్‌గా సిద్ధల దేవయ్య, వైస్ చైర్మన్‌గా వార్ల తిరుపతి తో పాటు మరో 11 మంది ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ వీరిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం చైర్మన్ సిద్దల దేవయ్య మాట్లాడుతూ మార్కెట్ యార్డులో రైతులకు అందుబాటులో ఉంటూ రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ ఇంచార్జ్ చైర్మన్ కోనేరు కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేసి రైతుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, ఎఎంసి కార్యాలయ అధికారులు, సిబ్బంది, పాలకవర్గ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు అనంతరం చైర్మన్, నూతన పాలకవర్గం సభ్యులు మాజీ ఎంఎల్ఎ నివాసానికి చేసుకుని మాజీ ఎంఎల్ఎ కోనేరు కొనప్ప, విశ్వప్రసాద్, సిర్పూర్ నియోజక వర్గ ఇన్చార్జి రావి శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 25న ఎఐఎస్‌బి వార్షికోత్సవం

**ప్రజాపక్షం/తానూర్:** జూన్ 25న జరిగే అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి 74వ వార్షికోత్సవాల పురస్కరించుకుని తనూర్ మండల్ బోల్సా గ్రామంలో ఏ.ఐ.ఎస్.బి 74వ వార్షికోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి తానూర్ మండల్ కార్యదర్శి అదికూల్ వార్షికోత్సవాల పోస్టర్ల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ.ఐ.ఎస్.బి. 1951 లో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఏర్పడి నేతాజీ సూభాష్ చంద్రబోస్ గారి ఆశయాల సాధనకై కుల,మత,ప్రాంతాలకు అతీతంగా సోషలిజం సాధనకై నేతాజీ కలలు కన్నా భారత దేశ పునర్నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా ఉద్యమిస్తుందని ఆయన అన్నారు.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వ విద్యా సంస్థల యూనివర్సిటీల పరిరక్షణకై విద్య కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా గత 73 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతుందని ఆయన కొనియాడారు.రాష్ట్రవ్యాప్తంగా 74వ వార్షికోత్సవాలను ఏ.ఐ.ఎస్.బి శ్రేణులు ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో తానూర్ మండల్ అదికుల్,ఆకాష్,అమూల్ రావు,భోజన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీని కలిసిన వైద్యారోగ్య అధికారి



**ప్రజాపక్షం / జగిత్యాల జిల్లా ప్రతినిధి :** జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన డా. సమిద్దీన్ సోమవారం రోజున ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## సోమేశ్వరునికి ఎస్ఐ దంపతుల పూజలు



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ప్రసిద్దిగాంచిన శ్రీ కనక సోమేశ్వర స్వామివారికి మల్లాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పబ్బ కిరణ్ పావని దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు నిర్వహించారు. అనంతరం సోమేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులకు ఎస్సై దంపతులు, ఆలయ అభివృద్ది కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఆలయ కమిటీ చైర్మన్ రాజన్న, వైస్ చైర్మన్ తుకారాం, క్యాషియర్ తిరుపతి, సోమేశ్వర భక్తులు సరికెల మహిపాల్, మల్లయ్య, సత్యనారాయణ, సురేష్, ప్రతాప్, లక్ష్మణ్, భూమేశ్వర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతితో ఉద్యోగ బాధ్యత పెరుగుతుంది

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సంస్థలో బాధ్యతాయుతంగా ఉద్యోగం చేస్తూ పదోన్నతి పొందడం అదృష్టమని, ప్రమోషన్ పొందిన వారికి ఉద్యోగం పట్ల మరింత బాధ్యత పెరుగుతుందని ఆర్‌కె 7 గ్రూప్ ఏజెంట్ మాలోతు రాముడు అన్నారు. సోమవారం ఆయన ఏరియా లోని ఆర్‌కె 7గని మొదటి షిఫ్ట్ లో క్యాటగిరి ప్రమోషన్లు పొందిన 50 మంది ఉద్యోగులకి పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాటగిరి ప్రమోషన్లు తీసుకున్న కార్మికులు రక్షణ సూత్రాలను పాటిస్తూ, వారి కర్తవ్యాలను క్రమశిక్షణతో నిర్వహిస్తూ ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచి సంస్థ మనుగడకు తోడ్పాటు అందించాలన్నారు. కార్మికులకు సంస్థ అన్ని రకాల సౌకర్యాలను కల్పించడంలో ముందుంటుందన్నారు. అనంతరం గుర్తింపు సంఘం ఎఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రెటరీ కందికట్ల వీరభద్రయ్య మాట్లాడుతూ సింగరేణి లోని యువ ఉద్యోగులు సంస్థలో పనిచేయడం గొప్ప అవకాశంగా భావించాలని పేర్కొన్నారు. ప్రమోషన్లతో వారి బాధ్యత మరింత పెరుగుతుందని, ప్రతి ఒక్క కార్మికుడు కష్టపడి పని చేస్తూ సంస్థ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. గుర్తింపు సంఘంగా కార్మికుల ప్రతి సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గని మేనేజర్ డివై జిఎం ఎన్ శ్రీధర్, రక్షణాధికారి రవిశంకర్, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, ఇంజనీర్లు ప్రవీణ్,వెంటిలేషన్ అధికారి జగదీష్ రావు, సంక్షేమ అధికారి సంతన్, అండర్ మేనేజర్లు రాము, రవీందర్, శశాంక్, శ్రీనివాస్, ఫిట్ సెక్రెటరీ బెర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగం, స్నేహం, పవిత్రత మేలుకలయికే బక్రీద్







**ప్రజాపక్షం / కోరుట్ల :** పవిత్ర బక్రీద్ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల పట్టణ కమిటీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కౌన్సిలర్లు సంఘం లింగం, ఏంబేరీ నాగభూషణం, ఆడెపు మధు, నాయకులు ఏంబేరి సత్యనారాయణ, ఖయ్యూం రిజ్వాన్, ఏఆర్ అక్బర్ సైఫుద్దీన్, పసుల కృష్ణప్రసాద్, బన్న రాజేష్, మేదరి లక్ష్మణ్, జాగిలం భాస్కర్, ముక్కెర రాజేష్, సదుల వెంకటస్వామి, ఎడ్ల రమేష్, చిట్యాల లక్ష్మినారాయణ, చిట్యాల అశోక్, రసూల్ తదితరులు ఉన్నారు.



**గొల్లపల్లి :** గొల్లపల్లి మండలంలో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం మైనార్టీ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మజీద్ ఈద్గా వద్ద బక్రీద్ ప్రత్యేక ఖుద్బాను మత గురువు పటించారు. బక్రీద్ యొక్క ప్రత్యేకత ప్రవక్త ఇబ్రహీం, అల్లా యొక్క ఆదేశ పాలన తన సంతానాన్ని అల్లాహ్ కొరకు త్యాగం చేయడానికి ఆచరిస్తూ, పవిత్ర బక్రీద్‌తో పాటు హజ్ యాత్ర పూర్తి కావడం జరుగుతుంది. మండలంలోని గొల్లపల్లి, చిల్వకోడూర్, తిర్మలాపూర్, లక్ష్మిపూర్, అగ్గిమల్ల గ్రామాల్లోని ఈద్గాలో బక్రీద్ ప్రత్యేక ఖుద్బాను పటించడం జరిగింది. గ్రామాలలో ఈద్గాల వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

**చెన్నూర్ :** మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణం లో బక్రీద్ పండగ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఈద్గా సమీపంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఖుర్బానీ జరిపే సమయంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, ఎవరికి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఎసిపి వెంకటేశ్వర్లు సూచించారు. పండగ నేపథ్యంలో ఈద్గా, మసీదుల వద్ద ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

**కాగజ్ నగర్ రూరల్ :** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్‌ను సోమవారం కాగజ్ నగర్ మండలం చింతగూడ కోయ



వాగు గ్రామం లో ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈద్గా మైదానం సామూహిక ప్రార్థనలతో కిక్కిరిసిపోయింది. ముస్లిం మత గురువు బక్రీద్ పండగ ప్రాముఖ్యత, సమాజంలో నైతిక విలువలు, శాంతి సామరస్యాన్ని ప్రబోధించారు. జిల్లా జడ్ పి ఇంచార్జ్ చైర్మన్ కోనేరు కృష్ణారావు,జిల్లా కో ఆప్షన్ సిద్దిక్,మండల కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ ఖాన్, చింతగూడా ఎక్స్ ఎంపిటిసి నికూరే నాగేందర్,నాయకులు కలిం, గోవిందుల రాజు, లక్ష్మణ్‌పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్ :** బక్రీద్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ముస్లిం సోదరులు సామూహిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మొహమ్మద్ ప్రవక్త చూపించిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడ



వాలని ఇమామ్ లు సూచించారు. జిల్లా కేంద్రంలోని బాబాపూర్ రోడ్డులో గల మసీదు వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ఎంఎల్ఏ కోవలక్ష్మి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, జెడ్‌పిటిసి నాగేశ్వరరావు మైనారిటీలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగను త్యాగానికి ప్రతీకగా జరుపుకుంటున్నటు తెలిపారు. మైనార్టీ నాయకులు సింగిల్ విండో చైర్మన్ అలి బిన్ అహ్మద్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తారిక్, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

**కాగజ్ నగర్ లో...**

కాగజ్ నగర్ పట్టణంలోని ఈద్గాలో సోమవారం భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు ఘనంగా బక్రీద్ పండుగను జరుపుకున్నారు. త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్‌ను ఈద్గా మైదానం సామూహిక ప్రార్థనలతో కిక్కిరిసిపోయింది. ముస్లిం మత గురువు బక్రీద్ పండగ ప్రాముఖ్యత, సమాజంలో నైతిక విలువలు, శాంతి సామరస్యాన్ని ప్రబోధించారు. సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ ఈద్గా మైదానం వద్ద వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ముస్లిం సోదరులను కలిసి ప్రతి ఒక్కరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నాయకులు ముస్లిం సోదరులు తదిత లోకేశ్వరంరులు పాల్గొన్నారు.



**పెద్దపల్లి ప్రతినిధి:** త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పర్వదిన వేడుకలను పెద్దపల్లి జిల్లాలో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, గోదావరిఖని, మంథనిలో బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు, బక్రీద్ పండుగ సందర్భంగా ఉదయం ఆయా ప్రాంతాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

**రామగిరి :** రామగిరి.కమాన్ పూర్ మండలాల్లో సోమవారం ఈద్‌ఉల్‌జుహ( బక్రీద్) పండుగ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. రామగిరి మండల కేంద్రంలో పాటు బేగంపేట్, కలవచర్ల, రాజాపూర్, తోపాటుకమాన్ పూర్ మండలంలో గుండారం, జూలపల్లి, కమాన్పూర్, పేరపల్లి తదితర గ్రామాల్లోని ముస్లింలు ఈద్గాకు వెళ్లి నమాజ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువు షోయబ్ ఆలం బక్రీద్ విశిష్టతను ముస్లిం సోదరులకు వివరించారు. రఫీక్ అహ్మద్ ఖాన్ ఇంతియాజ్ ముస్తాక్ రఫీక్ హబీబ్ (108)షౌకత్ ఖాన్ ముఖిద్ సెట్ మథిన్ ఖాన్ లల్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ పార్టీల నాయకులు రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, వైనాల రాజు, రోడ్డబాబు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా రామగిరి, కమాన్ పూర్ ఎస్సైలు సందీప్ కుమార్‌మామిడాల చంద్రశే

## చేతి పంపుకు మరమ్మతులు

**ప్రజాపక్షం /ముత్తారం :** ముత్తారం మండలం ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలో గల ఐదో వార్డులోని చేతి పంపు చెడిపోగా అ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళిగౌడ్ దృష్టికి ఇక్కడి సమస్యను తీసుకుపోగా వెంటనే స్పందించిన చంద్రమౌళి గౌడ్ గ్రామపంచాయతీ కార్యదర్శులు మాట్లాడి చేతి పంపు మరమ్మత్తులు మెకానిక్‌అఫ్జల్‌స్థానికులసహాయంతో చేతి పంపు మరమ్మతులు చేశారు. చేతి పంపులోని పైపులు తీసి కొత్త పరికరాలను వేసి మరమ్మతులు చేశారు. దీంతో చేతిపంపులో నుంచి నీళ్లు రావడంతో చుట్టూ పక్కల కుటుంబాలు సంతోషం వ్యక్తం చేశారు. అ వార్డు ప్రజలు దాసరి చంద్రమౌళి గౌడ్ కి, గ్రామపంచాయతీ కార్యదర్శిస్వప్నకి ఉంటాయి.

## మంథనికి వన్నె తెచ్చిన మహనీయుడు రామయ్యగుప్త

**మంథనికి వన్నె తెచ్చిన మహనీయుడు రామయ్య గుప్త**

**మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్‌రెడ్డి**

**ప్రజాపక్షం/మంథని:** ప్రజాసమస్యలపై అక్షరాలనే ఆయుధం చేసుకుని సందించిన కవి రావికంటి రామయ్య గుప్త అని, ఆయన కవిత్వాలతో మంథనికే వన్నె తెచ్చారని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన ప్రజా కవి, మంత్రకూట వేమన రావికంటి రామయ్య జయంతి సందర్బంగా పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రామయ్య గుప్త మంథనికి ఎనలేని సేవలు అందించారని గుర్తుచేశారు. సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి కవితలు అల్లి పోరాటం చేశారని, వారి సేవలను గుర్తు చేసుకుంటూ బావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రామయ్య గుప్త కీర్తి ప్రతిష్టలను నలుదిశగా వ్యాప్తి చేయగానికి తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు శశిభూషన్‌కాచే, బీజేపీ నాయకులు బోగోజు శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి శ్రీనివాస్, కొంతం వివేక్, కిషోర్, రేపాల రమేష్, ఉపాధ్యాయుడు బిరుదు మధుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిజెపి విజయోత్సవ అభినందన సభ

**ప్రజా పక్షం/ ఇచ్చోడ :** ఇటివలన జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపొందిన సందర్భంగా నేడు ఇచ్చోడలో విజయోత్సవ అభినందన సభను నిర్వహిస్తున్నట్లు స్థానిక బీజేపీ మండల అధ్యక్షులు కేంద్రె నారా యణ తెలిపారు. సోమవారం ఆయన ఇచ్చోడలో విలేకరులతో మాట్లా డారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేశ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. విజ యోత్సవ ర్యాలీ, అనంతరం స్థానిక రాయల్ ఫంక్షన్ హాల్‌లో అభినం దన సభ ఉంటుందన్నారు. మండలంలోని బీజేపీ ప్రజాప్రతినిధులు, కార్యర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలనీ ఆయన కోరారు.

## ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం ఆర్పపల్లి గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం, కళ్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల ఇంచార్జ్ డా. భోగ శ్రావణీ పాల్గొన్నారు. ఆలయంలోనిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగారాజం, బిజెవైఎం మండల అధ్యక్షులు దీటి వెంకటేష్ ఉన్నారు.

## మంత్రిని సన్మానించిన ఎంపిపి

**ప్రజాపక్షం/మంథని:**విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకుని తిరిగి వచ్చిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మంథని ఎంపీపీ కొండ శంకర్ ఘనంగా సన్మానించారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం పెట్టుబడులు తీసుకువచ్చిపరిశ్రమలు నెలకొల్పాలనే గొప్పగా ఆలోచన చేశారని ఆయన మంత్రిని కొనియాడారు. సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీధర్‌బాబును సన్మానించిన గ్రంథాలయ డైరెక్టర్

**రామగిరిః** హైదరాబాదులోని ఆదర్శ నగర్ ఎమ్మెల్యే నివాస గృహం లో విదేశీ యాత్ర ముగించుకొని స్వదేశం చేరుకున్న ఐటీ , శాసన సభ వ్యయాహారలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంధాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు లడ్డు సోమవారం మర్యాద పూర్వఖంగా కలిసి పుష్ప గుచ్చం అందించి ఘనంగా శాలువాతో సన్మానించారు. నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ,నియోజక వర్గ అభివృద్ధి కోసం అమెరికా వెళ్లి అక్కడ ఉన్న కొన్ని కంపెనీలను తెలంగాణ రాష్ట్రము లో పెట్టుబడులు పెట్టెల కోకాకోలా లాంటి కంపెనీ లు తీసుకువచ్చి మంథని నియోజక వర్గాన్ని అభివృద్ధి దిశగా దూసుకుపోయేలా చేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మేకలు మృతి

**ప్రజాపక్షం/మంథని:**పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి సమీపంలోని బొక్కలవాగులో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మూడు మేకలు మృతి చెందాయి. మండలంలోని ఎగ్లాస్‌పూర్ గ్రామానికి చెందిన రమేష్‌కు చెందిన మేకలు వాగు నుంచి వస్తున్న క్రమంలో విద్యుత్ వైర్లు తగిలి షాక్‌కు గురయ్యాయి. వాగు నుంచిసమీపంలోని రైస్‌మిల్లుకు మోటార్లు బిగించి నీటి సరఫరా చేస్తున్నారని, విద్యుత్ వైర్లు సక్రమంగా లేకపోవడం, మిల్లర్‌ల నిర్లక్ష్యం మూలంగా వైర్లు కిందకు వేలాడి మేకలకు తాకి మృతి చెందినట్లు బాధితుడు ఆరోపించాడు. మేకలు మృతితో నష్టపోయిన తనకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితుడు రమేష్ కోరారు.

## క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్ అందజేత

**ప్రజాపక్షం/మంథని:**పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాదకాలనీకి చెందిన క్రికెట్ క్రీడాకారులకు రైతు నాయకుడు మూల పురుషోత్తంరెడ్డి క్రికెట్ బ్యాట్, వికెట్లు అందజేశారు. క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఆలోచనతో తనవంతుగా బ్యాట్, వికెట్లు అందిస్తున్నట్లు పురుషోత్తంరెడ్డి తెలిపారు.

## గవర్నర్‌ని కలిసిన ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు

**ప్రజాపక్షం/చందుర్తి:** రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్ సోమవారం బిజెపి నాయకులు, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయని హర్యానా రాష్ట్రం లోని రాజ్ భవన్ కార్యాలయంలో కలిసి శాలువాతోసన్మానించారు.గవర్నర్‌దత్తాత్రేయ నంద్యాల వెంకటేష్‌కి శ్రీకృష్ణుని ప్రతిమ అందజేశారు.

# కూలీల పూర్తి బాధ్యత యాజమాన్యాలదే

**ప్రజాపక్షం/ సుల్తానాబాద్ ః** రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్.,ఐజీ ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్ ఉత్తర్వుల ప్రకారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని 110 రైస్ మిల్స్, 23 ఇటుక బట్టిల అసోసియేషన్ సభ్యులతో సుల్తానాబాద్ పట్టణం లోని నరహరి ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేసివారికి పలు సూచనలు ఆదేశాలు జారీ చేసారు. ఏసీపీ జి కృష్ణ మాట్లాడుతూ పొట్టకూటి కోసం వలస కూలీలు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే, ఇతర కూలీల భద్రత రైస్ మిల్స్, ఇటుక బట్టి యజమానులదే అన్నారు. ప్రతి రైస్ మిల్లు మరీయు ఇటుక బట్టీల ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి మరియు వాటిని నిరంతరం పర్యవేక్షిస్తుండాలి. ఇతర రాష్ట్రాల నుండి, ఇతర ప్రాంతాల నుండి కూలీలను తీసుకువచ్చిన్నపుడు వారి వివరాలు నమోదు చేసి రిజిస్టార్ మైంటైన్ చేయాలి సంబంధిత శాఖ తెలపాలి.మగ కూలీలు, ఆడ కూలీలకు వేరువేరుగా నివాస ప్రాంతాలను ఏర్పాటు చేయాలి.కుటుంబ సభ్యులతో ఉండేటువంటి కూలీల కి వేరుగా నివాస ప్రాంతాలు ఏర్పాటు చేయాలి.రైస్ మిల్ మరియు ఇటుక బట్టీల యజమానులు తమ వద్ద పనిచేసేటు వంటి కూలీల యొక్క గత చరిత్రను తెలుసుకోవాలి మరియు చెడు అలవాట్లు మద్యం గంజాయి డ్రగ్స్ కలిగిన వారి వివరాలు సేకరించి వారిని పనిలో ఉంచుకోకుండా చూడాలి.రైస్ మిల్ మరియు ఇటుక బట్టి ప్రాంతాల్లో సెక్యూరిటీ గార్డ్స్ ఏర్పాటు చేసుకొని రిజిస్టర్లు ఏర్పాటు చేసి ఇన్‌అవుట్ అయ్యో వారి వివరాలు పూర్తిగా నమోదు చేయాలి.మిల్స్, బట్టీల లో కూలీల చేత వెట్టిచాకిరి చేయించ వద్దని, కార్మిక చట్టాలు కచ్చితంగా పాటించాలన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

**ప్రజాపక్షం/రామగిరిః** కస్తూరిబా బాలికల పాఠశాల లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వెంటనే నూతన భవనాన్ని ప్రారంభించాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ పటేల్ అన్నారు. సోమవారం రామగిరి మండలంలోని పన్నూరు గ్రామం లో గల నూతన కస్తూర్బా పాఠశాల భవనం వద్ద ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడున్నర కోట్లతో కస్తూరిబా బాలికల పాఠశాల నిర్మాణం చేపట్టి సంవత్సరం కాలంగా వృధాగా పడి ఉందని పట్టి ంచుకునే అధికారులు, ప్రజా ప్రతినిధులు లేరని ప్రస్తుతము ఉన్న రామగిరి మండల కేంద్రంలో కస్తూరిబా పాఠశాల సింగరేణి కంపెనీ వారి పాఠశాలలో గత నాలుగు సంవత్సరాలుగా విద్య కొనసాగుతుందని అక్కడ పిల్లలకు కనీస మౌలిక సౌకర్యాలు లేకున్నా అమ్మాయిలు ఇబ్బంది పడుతూ చదువుచున్నారని కేంద్ర ప్రభుత్వం సర్వ శిక్ష అభియాన్ క్రింద రామగిరి మండల కస్తూరిబా పాఠశాలకు నూతన భవనం కింద మూడున్నర కోట్లు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని అన్నారు. 200 నుంచి300 బాలికల చదువు కోసం నిర్మించిన ఈ భవనం పన్నూరు గ్రామంలో వృధాగా ఉందని ఒకపక్క కస్తూరిబాలో అనేకమైన సమస్యలతో ఆడపిల్లలు ఇబ్బందులకు పడుతుంటే అధికారులు ప్రజాప్రతినిధులు నిమ్మికు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా కస్తూరిబా పాఠశాలను తొందరగా ప్రారంభించాలని కోరుచున్నామని ప్రస్తుతం ఉన్న స్కూ ల్లో బాత్రూములు, సరియైన టాయిలెట్స్, గ్రౌండ్ లేకపోవడం వల్ల పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని నూతన భవనాన్ని ప్రారంభించాలని కోరుతున్నారు.

## హుజూరాబాద్‌కు వన్నె తెచ్చిన తపస్వి డాన్స్ అకాడమీ

**ప్రజాపక్షం / హుజురాబాద్ ః** ఒక వెయ్యి ఎనిమిది మంది మహిళలచే గోవింద నామాలతో కోలాట మహా బృంద నృత్యం ద్వారా హుజురాబాద్ లోని తపస్వి డాన్స్ అకాడెమీ ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత సహస్ర మహోత్సవ సామ్రాట్ శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వారి గ్లోబల్ డివోషనల్ రికార్డ్స్‌ను సాధించి హుజురాబాద్‌కు వన్నె తీసుకువచ్చారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం హుజురాబాద్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. మొట్టమొదటిసారిగా ప్రపంచ స్థాయి రికార్డు నెలకొల్పడం ఎంతో శుభపరిణామని ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించిన నృత్య దర్శకురాలు శ్రీమతి డా. చిలమకూరి శ్వేతా (సీతారత్నం) ఎంతో ప్రశంసనీయురాలని కొనియాడారు. ప్రభుత్వాలు ఏమైనా కళాకారుల అభివృద్ధి కోసం తన వంతు బాధ్యతతో కృషి చేస్తానని కళాకారులకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం లోని అనేక జిల్లాల నుండి హుజురాబాద్‌కు విచ్చేసిన కళాకారులందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని అక్కా చెల్లెళ్లకు ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఏమైతే హామీలు ఇచ్చాను వాటి నెరవేర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఏ మహిళకు ఆపద వచ్చిన తనకు ఫోన్ చేస్తే తన వంతు సహాయ సహకారాలు తప్పక అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, హుజురాబాద్ ప్రముఖులు, పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన కళాకారులు, కళాభిమానులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.

## నూతన కమిటీకి అభినందనల పరంపర

**ప్రజాపక్షం/కొత్తపల్లిః** తెలంగాణ ఆల్ స్టైల్ కుంగ్‌ఫూ నూతన కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. కరీంనగర్‌లో స్థానిక వాగ్దేవి డిగ్రీ, పిజి కళాశాలలో ఆదివారం జరిగిన ఆల్ స్టైల్ కుంగ్‌ఫూ యూనిటీ నూతన కమిటీ ఎన్నుకున్నారు. సర్వసభ్య సమావేశం నిర్వహించిన అనంతరం నూతన కమిటీని ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షులుగా పండ్యాల మూర్తి, ప్రధాన కార్యదర్శిగా వడ్నాల శ్రీనివాస్ (సిరిసిల్ల) క్యాషియర్‌గా ఎనగందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సిహెచ్ రాజేందర్, ఎం.తిరుపతి, జాయింట్ సెక్రటరీగా గింగిరి సతీష్, కనుక ప్రవీణ్, అశీల వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్.వెంకటేశ్వర్లు, కోడూరి శేఖర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఆరెల్లి చిరంజీవి, కనక ప్రభాకర్, సిద్ధి చంద్రయ్య, చీఫ్ అడ్వైజర్లుగా కొండిల్ల సదానందం, బొడ్డు రాజమల్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని వివిధ జిల్లాలకు చెందిన పలువురు మాస్టర్స్ ఇన్‌స్ట్రక్టర్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు చేయూత

**ప్రజాపక్షం/ఇల్లందకుంటః** ఆపద వచ్చిందంటే సేవ చేయడంలో వాసవి క్లబ్ ఎప్పుడూ ముందుంటుందని, ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూతనందించడమే లక్ష్యంగా ముందుకెళ్తామని వాసవి క్లబ్ ఇల్లందకుంట అధ్యక్షుడు గుండ కేదారి తెలిపారు. డాన్ టు డస్క్ ప్రోగ్రాంలో భాగంగా ఇల్లందకుంట మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండలంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన విధ్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో పిల్లల సౌకర్యార్థం వాటర్ ట్యాంకు, మల్యాల యూపిఎస్ స్కూల్ లో మంచినీటి కోసం వాటర్ ట్యాంకు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. నిరుపేద వీధి వ్యాపారులకు గొడుగులు, దేవాలయంలో కూర్చోవడానికి రెండు స్టూల్స్ అందజేశారు. ప్రజలకు రక్షణ కలిపించే కానిస్టేబుల్స్‌ను సన్మానించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషన్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ మాడా సుబ్బారావు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ అల్లంకి లచ్చయ్య, రీజినల్ చైర్మన్ గంప సురేందర్, రీజినల్ సెక్రటరీ గందె ప్రవీణ్, జోనల్ చైర్మన్ అయితు రమాదేవి, అధ్యక్షుడు గుండా కేదారి ,సెక్రటరీ దేవునూరి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ కైలాసం, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సేవమిత్ర అవార్డు అందుకున్న యూసుఫ్ లల్లు



**ప్రజాపక్షం /రామగిరి ః** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ యూసుఫ్ (లల్లు) చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి బుస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం సేవ మిత్ర అవార్డు అందజేసీ ఘనంగా శాలువాతో సన్మానించారు. మహమ్మద్ యూసుఫ్ యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర IT మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు&శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శీను బాబు కు విధేయుడిగా నిరంతరం ప్రజసేవ చేస్తూ శ్రీపాద ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లడంలో తన వంతు పాత్ర పోషిస్తున్నాడని సేవను గుర్తించి సన్మాన కార్యక్రమం నిర్వహించరు. సామాజిక స్వచ్ఛంద సేవకులు డాక్టర్ దేవి లక్ష్మీ నర్సయ్య ఆధ్వర్యంలో బూసా లక్ష్మయ్య ట్రస్ట్ చైర్మన్ బూస ప్రదీప్ ట్రెజరర్ గుమ్మడి రాజకుమార్ యూసుఫ్ ( లల్లు) ను అభినందించి సత్కరించారు.

## రెడ్డి సంఘం అధ్యక్షుడిగా దాసరి సాగర్‌రెడ్డి ఎన్నిక

**ప్రజాపక్షం/చిగురుమామిడిః** చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో సోమవారం శ్రీవినాయక రెడ్డి సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా దాసరి సాగర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వర్ణ సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తాటికొండ సంపత్ రెడ్డి, కోశాధికారి చాడ అనిల్ రెడ్డిలు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రొంటాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సంధర్బంగా రెడ్డి సంఘం అధ్యక్షుడు దాసరి సాగర్ రెడ్డి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో గెలిపించి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రెడ్డి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులు పార్వాటి రవీందర్ రెడ్డి, గౌరవ సభ్యులు కేతిరెడ్డి కొండాల్ రెడ్డి, దాసరి వెంకట్ రెడ్డి, కాంతాల మాధవరెడ్డి, పోరండ్ల సంపత్ రెడ్డి, కాంతాల లక్ష్మారెడ్డి, బిల్లా చంద్రారెడ్డి, రొంటాల సూర్యప్రకాష్ రెడ్డి, సభ్యులు రొంటాల ఉమామహేశ్వర్ రెడ్డి, అరుణ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డిలు ఎన్నికయ్యారు.

## తీగలవంతెనలో నాణ్యత లోపాలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ నగర పరిధిలో ఎమ్మెల్యే, మేయర్, ఎంపిలు నగరపాలక సంస్థ అట్టహాసంగా ప్రారంభించినకేబుల్‌బ్రిడ్జి(తీగల వంతెన) కొద్ది నెలలకే పలుమార్లు రిపేర్‌కు రావడం, వందల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన నాణ్యత లోపాలు బయటపడుతూనే ఉన్నాయని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్‌కుమార్ పేర్కొన్నారు. అదేదో ప్రపంచ వింత లాగా, లక్షలమందికి లబ్ది చేకూర్చేదిగా ఆ బ్రిడ్జి ప్రారంభించి కోట్ల రూపాయల ఖర్చుతో డాన్స్‌షోలు పెట్టి ఎమ్మెల్యే, మేయర్ ప్రజలను మభ్యపెట్టారన్నారు. ఆ తర్వాత బ్రిడ్జి నాణ్యత లోపం పదే పదే బయట పడు తోందన్నారు.నగర నడిబొడ్డున సవరన్ స్ట్రీట్‌లో దశాబ్దాలుగా కొలువుతీరని నెహ్రూచౌక్‌లో నెహ్రూ విగ్రహాన్ని తొలగించిన నగరపాలక సంస్థ నాలుగేళ్లుగా ఆయన విగ్రహాన్ని తిరిగి స్థాపించడం లేదన్నారు. కొన్ని డివిజన్లలో మంచినీటి సరఫరా రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణంపై నగర పాలక సంస్థ అధికారులు నిర్లక్ష్యం వహించడం జరిగిందన్నారు.